విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 3, జనవరి 2025

150 స్టాఫ్ నర్సుల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర-అనంతపురం: ప్రాంతీయ సంచాలకులు వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం కడపజోన్ 4 వారి పరిధి లోని 150 స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ప్రాంతీయ సంచాలకులు కడప వారు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈబీ దేవి తెలిపారు. ఈ ఉద్యోగాలకు సంబంధించి దరఖాస్తు నమూనా ఇతర వివరాలను: సిఎఫ్‌డబ్ల్యూ. ఏపీ. గోవ్. ఇన్ వెబ్‌సైట్‌లో ఉంచడమైనదని అభ్యర్థులు దరఖాస్తును వెబ్‌సైట్ నుండి డౌన్లోడ్ చేసుకుని నిర్దేశించిన రుసుమును, సర్టిఫికెట్లను జతపరిచి ఈనెల 3 తేదీ నుంచి 17 వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులను కడప కార్యాలయంలో అందజేయాలని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నిర్దేశించిన గడువు తర్వాత వచ్చిన దరఖాస్తులను పరిగణలోకి తీసుకోరని తెలియజేశారు.

నార్పల గ్రామసభ వాయిదా..

విశాలాంధ్ర-నార్పల : మేజర్ పంచాయతీ కార్యాలయంలో గురువారం జరగాల్సిన గ్రామసభ వాయిదా వేశామని గ్రామపంచాయతీ కార్యదర్శి శ్యామల తెలిపారు. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో గ్రామసభల నిర్వహణ ఎంతో కీలకం. ఆయా శాఖల అధికారులతో పాటు పంచాయతీ పాలకవర్గం సభ్యులు కూడా పాల్గొని ప్రజల సమస్యలను వాటి పరిష్కారం కోసం చర్చిస్తారు. ఇంత ప్రాధాన్యమున్న గ్రామసభలకు కనీసం 10 మంది కూడా హాజరుకాలేదు. పంచాయతీ అభివృద్ధి విషయంలో ప్రజలకు అధికారులకు మధ్య అంతగా సమాచారం ఉండకపోవడం, గత గ్రామసభల్లో సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో సభలకు హాజరయ్యేందుకు గ్రామస్తులు సుముఖత చేపడం లేదు. దీంతో గ్రామసభ శనివారం ఉదయం 4 గంటలకు వాయిదా వేసినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

శింగనమల ఎస్సైగా విజయ్‌కుమార్

విశాలాంధ్ర-శింగనమల: శింగనమల నూతన ఎస్ఐగా విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు స్వీకరించారు, అనంతరం శింగనమల సర్కిల్ కార్యాలయంలో సీఐ కౌలుట్లయ్యని నూతన ఎస్.ఐ విజయ్‌కుమార్ కలిసి తన జాయినింగ్ రిపోర్ట్ అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. సీఐ కౌలుట్లయ్య మాట్లాడుతూ విజయ్ కుమార్ గతంలో రైల్వే జీఆర్‌పిలో పనిచేస్తూ శింగనమల ఎస్ఐగా పనిచేశారని, ఎస్ఐగా బాగా పనిచేసి మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని తెలియజేశారు.

బీజేపీ మండలాధ్యక్షుడిగా తిప్పేస్వామి

విశాలాంధ్ర-కణేకల్లు : బీజేపీ అధిష్టానం ఆదేశాల మేరకు గురువారం కణేకల్ మండలంలో మండల అధ్యక్ష ఎన్నిక నిర్వహించారు. ఇందులో భాగంగా కే,తిప్పేస్వామిని మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రిటర్నింగ్ ఆఫీసర్‌గా హిరోజీరావు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్‌గా తిప్పారెడ్డి వ్యవహరించి తిప్పేస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు మల్లయ్య చౌదరి, బూత్ అధ్యక్షులు మీసాల రవి, క్రాంతికుమార్ యాదవ్ సత్యనారాయణరెడ్డి పాల్గొన్నారు.

అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం..

-సర్పంచ్ సాకే తిరుపాలు

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడు గ్రామ అభివృద్ధి అందరి చేయూతతోనే సాధ్యమవుతుందని సర్పంచ్ సాకే తిరుపాలు అన్నారు. మండల కేంద్రంలోని నాగుల కట్ట వద్ద గురువారం పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్‌కుమార్, రమణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలకు ఎమ్మెల్యే పరిటాల సునీత చొరవతో నిధులు మంజూరు చేయించి పూర్తి చేస్తామన్నారు. అర్హులై ఉండి ప్రభుత్వ పథకాలు మంజూరు కాకపోతే గ్రామసభలో అర్జీలు స్వీకరించి అర్హత సాధించేలా చర్యలు చేపడతామన్నారు. ఉపాధి హామీ పథకానికి సంబంధించి జాబ్ కార్డులు ఉన్న కూలీలకు పనులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్లు తలారి శివ, నాగభూషణ, వార్డు మెంబరు నారాయణమ్మ ఉన్నారు.

నవ వధువు ఆత్మహత్య

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: నవ వధువు లావణ్య బుధవారం రాత్రి బలన్మరణానికి పాల్పడింది. అనంతపురం నగరానికి చెందిన మోహన్ అనే యువకుడితో లావణ్య ఇటీవలే ప్రేమ వివాహం చేసుకుంది. వీరు ఇరువురూ హైదరాబాద్‌లోని ఎల్బీ నగర్‌లో నివాసం ఉంటున్నారు. కుటుంబ కలహాలతోనే లావణ్య ఆత్మహత్య చేసుకుందని కుటుంబ సభ్యులు అంటున్నారు. పెళ్లి అయిన నెల రోజులకే తమ బిడ్డ చనిపోవడం తమకెంతో ఆవేదనను కలిగిస్తోందని కుటుంబ సభ్యులు అంటున్నారు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని పోలీసులు భావిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ గురవారం మండల స్థాయి విజ్ఞాన సైన్స్ ప్రదర్శనలో పలు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎంఈఓలు మల్లికార్జున, వీరన్న తెలిపారు. ముందుగా ఉదయం నుంచి మండల స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు. ప్రార్థన కార్యక్రమం నిర్వహించి మండల స్థాయి వైజ్ఞానిక సైన్స్ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ప్రదర్శించారు. లింగధహాల్, శ్రీధరఘట్ట, బొమ్మనహాళ్ కేజీబివి విద్యార్థులు విజేతులుగా నిలిచారు. విజేతలకు ఎంఈఓలు బహుయతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, కేజీబివి ప్రిన్సిపాల్ కమలమ్మ, అధ్యాపకులు సుబ్బరాయుడు, ఎంఆర్పీ మంజప్ప తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-కూడేరు : అర్హులైన పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ డిమాండు చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కూడేరులోని విఘ్నేశ్వర కాలనిలో పేదలతో కలిసి వ్యక్తిగత అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయకార్మిక సంఘము రాష్ట్ర కార్యదర్శి. బి కేశవరెడ్డి కలిసి ఆయన విలేకరులతో మాట్లాతూ ఎన్నికలుముందు చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు, ఆర్థికసహాయం అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుదు అధికారంలోకి వచ్చి 6 నెలలు పూర్తికావస్తున్నప్పటికీ. ఇళ్లస్థలాలు గురించి మాట్లాడటం లేదన్నారు. ఇప్పటికి గ్రామాల్లో, పట్టణాల్లో ఇళ్ల స్థలాలు లేని పేదలు కోకొల్లలు గా ఉన్నారని వెంటనే అర్హత కలిగిన పేదలకు స్థలాలతో పాటు ఇళ్ల నిర్మిచాలని డిమాండ్ చేశారు. పేదలకు విద్యుత్ చార్జీలుపెంచి నడ్డి విరుస్తున్నారాన్నారని పెంచిన విద్యుత్. చార్జీలు వెంటనే ఉపసంహరించాలన్నారు ఈకార్యక్రమంలో వ్యకాసం సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, సిపిఐ తాలూకా కార్యదర్శి. జె.మల్లిఖార్జున, మండల కార్య దర్శినారాయణమ్మ, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పార్వతీ ప్రసాద్, సిపిఐ సీనియర్ నాయకులు రమణ, ముట్టల శ్రీరాములు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం నియోజక వర్గ అధ్యక్షులు మల రాయుడు, వ్యవసాయ కార్మిక సంఘము నాయకు నాగేంద్ర, అనంత వెంకట రెడ్డి కాలనీ శాఖ కార్యదర్శి ధనరాజ్, సహాయ కార్యదర్శి వెంకటేష్, అంతర్ గంగఆంజనేయులు, మహిళా సమాఖ్య నాయకులు వరలక్ష్మి, పాల్గొన్నారు.

5న బెస్తరపల్లికి తరలిరండి

విశాలాంధ్ర, కళ్యాణదుర్గం : ఈనెల 5న కుందుర్పి మండలం బెస్తరపల్లిలో అమరవీరుల స్తూపం ఆవిష్కరణ చేయడానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ హాజరవుతున్నారని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ గురువారం పిలుపునిచ్చారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం కమ్యూనిస్టు పార్టీ పోరాటాల పురిటిగడ్డ అని బెస్తరపల్లి కేంద్రంగా 1950 దశకంలో దున్నేవాడికే భూమి నినాదంతో శివా జమా భూములు, బంజర భూములు, భూస్వాముల పెత్తందార్ల కబంధహస్తాల్లోని బినామీ భూములను పేదలకు పంచిన ఘనత ఉందన్నారు. 45 వేల ఎకరాల పైబడి దున్నేవాడికే భూమి అనే నినాదంతో పంచిపెట్టిన అమరవీరుల త్యాగాలకు చిహ్నంగా స్తూపం ఆవిష్కరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది వార్షికోత్సవాల సందర్భంగా 130 మంది అమరవీరుల పేర్లను లిఖిస్తూ స్తూపావిష్కరణ చేస్తున్న కార్యక్రమానికి జిల్లా నల్లమల నుండి సిపిఐ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.

తలుపూరు గ్రామానికి రోడ్డు మంజూరు

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండల పరిధిలోని తలుపూరు గ్రామానికి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ చొరవతో కళ్యాణదుర్గం రోడ్డు నుంచి తలుపూరు గ్రామానికి తారు రోడ్డు మంజూరు చేయించారు. దీంతో అభివృద్ధి అంటే పరిటాల పరిటాల అంటే అభివృద్ధి అనడానికి నిదర్శనమని ఎన్నికలు సమయంలో ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారని తలుపూరు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఇంకా పాపం పల్లికి లింకు రోడ్డు హామీ కూడా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒడ్డుపల్లి మదిగుబ్బ గ్రామాల మధ్య తారురోడ్డు నిర్మాణానికి సంకల్పించి కంకర రోడ్డు మాత్రమే వేశారని, దానిని కూడా తారు రోడ్డుగా మార్చాలంటున్నారు. సిద్ధరాంపురం నుంచి కూడేరు మండలం ఎంఎం పల్లి గ్రామానికి ఎమ్మెల్యే తారురోడ్డు నిర్మాణం చేయించారు. ఆత్మకూరు నుంచి కూడేరు రహదారి, సింగంపల్లి నుంచి కూడేరుకు రహదారి పునర్నిర్మించాలని కోరుతున్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్లు ఆవిష్కరించిన డాకర్లు

విశాలాంధ్ర-పామిడి : పామిడి పట్టణ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో 2025 విశాలాంధ్ర క్యాలెండర్లను డాక్టర్లు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక పేదల కోసం నిరంతరం పోరాడుతున్నదని, 75 ఏళ్లుగా బడుగు బలహీన వర్గాల ఆశయాలకు అనుగుణంగా పత్రిక పనిచేయడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కమలాధర్ మనీషా తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరించిన టీడీపీ నాయకులు ..

విశాలాంధ్ర-శింగనమల: మండలంలోని కడవకల్లు గ్రామంలో శింగనమల నియోజకవర్గం విశాలాంధ్ర ఇన్‌చార్జి .శంకర్ అధ్యక్షతన టీడీపీ నాయకుదు గోవర్ధన్ రాజు విశాలాంధ్ర తెలుగుజాతీయ దినపత్రికను ఆవిష్కరించారు. అనంతరం గోవర్ధన్ రాజు మాట్లాడుతూ72 వసంతాలు పూర్తి చేసుకున్న విశాలాంధ్ర జాతీయ దినపత్రిక నిజాలను నిర్భయంగా రాస్తూ ప్రజల మన్నన లను పొందుతోందని, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్నదని కొనియాడారు. ప్రజా సమస్యలను నిత్యం అధికా రుల దృష్టికి తీసుకెలుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుందన్నారు, కార్మిక కర్షకుల పక్షాన అనునిత్యం పాటుపడుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య, లింగమూర్తి, సుధాకర్, ఓబులాపురం ప్రసాద్ నాయుడు, మల్లికార్జున, బెస్త వెంకటరాముడు, లింగమయ్య, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అధికారులు కృషి చేయాలి,,,

సిపిఐ పుట్లూరు మండల కార్యదర్శి పెద్దయ్య

విశాలాంధ్ర-పుట్లూరు : ఓబులాపురం గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం మండలంలోని ఓబులాపురం గ్రామ రెవిన్యూ సదస్సులో తాహసీల్దార్‌కు సీపీఐ శాఖ కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం ఇచ్చారు. పుట్లూరు మండల సిపిఐ కార్యదర్శి డి.పెద్దయ్య మాట్లాడుతూ గ్రామంలోని ఎస్సీ కాలనిలో 20 సంవత్సరాల క్రితం సిమెంట్ రోడ్లు డ్రైనేజి వ్యవస్థను లేకుండా చేశారని, చిన్నపాటి వర్షం వచ్చి, కుళాయిల వద్ద లీక్ అయిన నీళ్లు, వేస్ట్ నీళ్లతో బజార్లు, రోడ్లు, బురదమయం అవుతున్నాయని అన్నారు. దీంతో బజార్లలో వృద్ధులు, అంగవైకల్యం గుండెలో చేతులు పెట్టుకుని తిరగాల్సి వస్తున్నదన్నారు. వర్షపు నీరు ఎటూపోలేక రోడ్లపై కుంటలను తలపిస్తుంటాయని, చుట్టుపక్కల నివాసులు మురుగునీటి దుర్వాసనకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. బజార్లన్నీ గుంతలమయంగా ఉన్నాయని, కొత్తగా సిసి రోడ్లు డ్రైనేజీలు వేయాలని కోరారు. గ్రామంలో కొందరు పెత్తందారులు గతంలో ఒకరిపేరు మీద వున్న భూములు మరొకరి పెరుమీద మార్పులు చేర్పులు చేయించి దళితుల మధ్యన చిచ్చుపెట్టి నిజమైన అర్హులకు తెలియకుండా పాసు పుస్తకాలు ఇప్పించారని, ఆభూముల రికార్డు పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు రెవిన్యూ రికార్డుల్లో భూములు నమోదుచేసి పాసుపుస్తకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చింతకుంట శాఖ కార్యదర్శి కార్యదర్శి డి,పెద్దన్న, తక్కలపల్లి శాఖ కార్యదర్శి, కే.బాలు, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి కే.సురేంద్ర, ఎం.నారాయణ, జి.బాల నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

మండల స్థాయిలో విద్య, వైజ్ఞానిక ప్రదర్శన..

విశాలాంధ్ర-గుత్తి: పట్టణం మోడల్ పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి రవి నాయక్ ఆధ్వర్యంలో మండల స్థాయి విద్యా వైజ్ఞానిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఐ వెంకటేశ్వర్లు హాజరై వారి చేతుల మీద రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర సాంకేతికతను సక్రమార్గంలో వినియోగించుకోవాలన్నారు. యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లలో జరిగే మోసాలకు బలి కారాదన్నారు. ఎంఈఓ రవినాయక్ మాట్లాడుతూ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనల వల్ల విద్యార్థుల్లో జిజ్ఞాస ఆసక్తి పెంపొందిస్తాయని వారి చురుగ్గా తయారవుతారని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబంచి రాష్ట్ర స్థాయికి ఎంపీ కావాలని పిలుపునిచ్చారు. ఈ ప్రదర్శనలో టీచర్స్ కేటగిరీలో బాలికల పాఠశాల మ్యాథ్స్ స్కూల్ అసిస్టెంట్ సి.రాధిక,లెసన్ ప్లాన్స్ ఇన్ క్యూఆర్ కోడ్ స్టూడెంట్ ఇండివిద్యుఅల్ కేటగిరీ కళ్యాణ్ రాం ఎనిమిదో తరగతి తొండపాడు ఆటోమేటిక్ ఫైర్ ఫైటర్ రోబోట్ గ్రూప్ కేటగిరీ మణిదీప్ 9వ తరగతి జెడ్పిహెచ్ఎస్ కోట పాఠశాల, ఇంటిగ్రాటెడ్ అగ్రికల్చర్ ప్రాజెక్టు లు జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఉష ,ఉపాధ్యాయులు శామ్యూల్ ప్రతాప్,రాధిక, శ్రీధర్ గౌడ్,గోపి, కృష్ణా, శ్రీనివాసులు, శ్రీరాంరెడ్డి, ఎంఈఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను త్వరతిగతిన పరిష్కరిస్తాం

విశాలాంధ్ర-గుత్తి : మండల పరిధిలోని శ్రీపురం గ్రామ పంచాయతీలో గురువారం రెవిన్యూ అధికారుల ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, లత దేవదాయ శాఖ అధికారి నాగేంద్రుడు, గ్రామ సర్పంచ్ రామలింగమయ్య హాజరయ్యారు.అధికారులు గ్రామంలో రెవెన్యూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గల సమస్యలను రైతులు అర్జీల రూపంలో అందజేశారు.త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.అలాగే గ్రామంలో రోడ్లు మురికి కాలువలు పరిశుభ్రతను పరిశీలించారు. ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే ప్రజల తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలియజేశారు.పంట పొలాలకు సంబంధించిన సమస్యలు గానీ పట్టా పాస్ బుక్కులు సమస్యలు గానీ, ఇండ్ల పట్టాలకు గాని మీ సమస్యలను అర్జీ రూపంలో మాకు తెలియజేసిన ఎడల తక్షణ పరిష్కారం చేయగలమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుమలత,పంచాయతీ సెక్రెటరీ రఫీ వీఆర్వో,ఇతర గ్రామాల వీఆర్వోలు, గ్రామ మరియు మండల సర్వేలు రీసర్వేర్లు,సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు భారీ ఎత్తున ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

కలెక్టరుకు అరటి గెలలతో రైతుల శుభాకాంక్షలు

విశాలాంధ్ర-యాడికి : యాడికి తహసీల్దార్ ప్రతాపరెడ్డి, యాడికి మండల అరటి సాగు రైతన్నలు గురువారం కలెక్టరు కార్యాలయంలో కలెక్టరు డాక్టర్ వినోద్ కుమార్‌కు అరటి గెల అందజేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా యాడికి తహసీల్దార్ కార్యాలయ భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దిన తహసీల్దార్ ప్రతాపరెడ్డి ఇతర సిబ్బందిని, అరటిలో అధిక దిగుబడి సాధించిన యాడికి మండల అన్నదాతలను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్ఐ కిష్టప్ప రెవెన్యూ సిబ్బంది రైతన్నలు పాల్గొన్నారు.

బెలుగుప్పలో పబ్లిక్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి

విశాలాంధ్ర-ఉరవకొండ : బెలుగుప్ప మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి గురువారం జిల్లా కేంద్రంలో ఆర్ఐఓ వెంకటరమణ నాయక్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కుల్లాయిస్వామి మాట్లాడుతూ బెలుగుప్ప మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, వారు పబ్లిక్ పరీక్షలు రాయడానికి కళ్యాణదుర్గం పట్టణానికి వెళ్లాల్సి వస్తుందన్నారు. బెలుగుప్ప నుండి కళ్యాణదుర్గం ప్రాంతానికి దాదాపు 20 కిలోమీటర్లు పైబడి ఉన్నది పబ్లిక్ పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతాయని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి వెళ్లడానికి ఒక్క బస్సు మాత్రమే ఉండడం వల్ల విద్యార్థుల రాకపోకలకు ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒక మండల కేంద్రంలో వందమంది విద్యార్థులు పైబడి ఉంటే అదే మండల కేంద్రంలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేసుకోవచ్చని నిబంధనలు ఉన్నాయన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేసి మూడు సంవత్సరాల అవుతుందని తక్షణమే విద్యార్థుల కష్టాలను గుర్తించి బెలుగుప్పలో ఇంటర్ విద్యార్థులకు పబ్లిక్ పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు రాధాజ్యోతి, వంశీ జిల్లా సహాయ కార్యదర్శి చందు, రాష్ట్ర సమితి సభ్యులు లలిత, నాయకులు చిట్మా తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది బాధ్యతగా పనిచేయాలి

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

విశాలాంధ్ర-కణేకల్లు : వైద్యులు బాధ్యతాయుతంగా పనిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు సూచించారు. కనేకల్లు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం నిర్వహించిన ఆసుపత్రి సలహా మండలి సమావేశంలో ఆయన మాడుతూ ఆస్పత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన, ప్రారంభోత్సవం తన చేతుల మీదుగా జరగడం ఎంతో ఆనందానిచ్చిందన్నారు. 30 పడకల ఆస్పత్రిలో 29 మంది వైద్య సిబ్బంది పనిచేస్తున్నా... ప్రజల్లో అవగాహన లోపంతో ఎక్కువ మంది ఉపయోగించుకోలేక పోతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. మెరుగైన వైద్య సేవలు అందుతాయన్న నమ్మకం, విశ్వాసాన్ని ప్రజలకు కల్పించాలని సిబ్బందికి సూచించారు. వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేస్తే... రోగుల సంఖ్య తప్పక పెరుగుతుందన్నారు. ఆస్పత్రికీ మంచి పేరు వస్తుందన్నారు. వచ్చిన వారిని సిబ్బంది గౌరవిస్తూ మెరుగైన సేవలు అందించాలన్నారు. ప్రజలు వైద్య సేవలు పొందలేకపోతే ప్రభుత్వ సొమ్ము వృథా అవుతుందని హెచ్చరించారు. ఇది తొలి సమావేశం కావడంతో ఎక్కువ లోతుపాతుల్లోకి వెళ్లడం లేదని, రాబోయే సమావేశాల్లో ప్రగతి నివేదిక ముందే తెప్పించుకుని విశ్లేక్షిస్తామన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నట్లు తేలితే తప్పక చర్యలు ఉంటాయన్నారు. బాధ్యతాయుతంగా పనిచేసే వారికి అభినందనలు, ప్రోత్సాహం లభిస్తుందని వివరించారు.

గత ప్రభుత్వం కంటే... మన ప్రభుత్వంలో పనితీరు మెరుగైందని ప్రజలు విశ్వసించేలా పనిచేయాలన్నారు. రాయదుర్గం పట్టణ ఆస్పత్రితో సమానంగా ఇక్కడ సిబ్బంది, వసతులు, సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సలహా మండలి సభ్యులు, వైద్యులు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం ఇవ్వాలంటూ మహిళలు నిరసన

విశాలాంధ్ర-ఉరవకొండ : రేషన్ బియ్యం నెలనెలా సక్రమంగా అందించడం లేదని ఆరోపిస్తూ ఉరవకొండ పట్టణంలోని పదవ వార్డు మహిళలు గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద బైఠాయించి ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరు నెలలుగా తమకు సక్రమంగా రేషన్ బియ్యం అందడం లేదని తమ వార్డులోకి ఎండియు వాహనం రావడం లేదని ఆరోపించారు. డీలర్ కూడా సక్రమంగా రేషన్ అందించడం లేదని తాము ఎక్కడికి వెళ్లి రేషన్ తీసుకోవాలని వారు ప్రశ్నించారు. ప్రతి నెలా 15వ తేదీ వరకు నిత్యావసరాల సరకులు అందించాలని ప్రభుత్వం, ఉన్నతాధికారులు చెబుతున్నారు... కానీ ఎక్కడా అమలు కావడం లేదని తెలిపారు. పక్క వార్డులోకి ఎండీయూ వాహనం వచ్చిందని మహిళలంతా అక్కడికి చేరుకొని గంటల తరబడి ఎదురు చూశామని, కొంత సేపటికే సర్వర్ పని చేయడం లేదని చెప్పారన్నారు. ఒకే రోజు అందరికీ నిత్యావసర సరకులు ఎలా అందిస్తారని నిలదీశారు. నిత్యావసర సరకులు కోసం కూలీ పనులు వదుకోవాల్సి వస్తుందని వాపోయారు. ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమస్య పరిష్కరించేంత వరకు ఇక్కడి నుంచి వెళ్లేది లేదని భీష్మించారు. విషయం తెలుసుకొన్న ఉప తహసీల్దారు భోగన్న గౌడ్ ఫోన్లో మహిళలతో మాట్లాడారు సక్రమంగా రేషన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

ఎస్‌టియు ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : ఎస్‌టియు రాష్ట్ర సంఘము రూపొందించిన ఎస్ఎస్‌సి స్టడీ మెటీరియల్ ను 10 వ తరగతి విద్యార్థులకు ఆత్మకూరు మండలంలోని ముట్టాల,ఆత్మకూరు, సనప,పెద్దవడుగూరు నార్పల మండలములో పి బండ్లపల్లి ఉన్నత పాఠశాలల్లో ఉచితంగా ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు ఎస్.రమణారెడ్డి ఆదేశాలతో మండల నాయకులు ఆధ్వర్యంలో గురువారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పిల్లలు మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకొని 10వ తరగతిలో మంచి ఫలితాలు సాధించి, అలాగే రాష్ట్ర స్థాయిలో జిల్లాను మొదటి స్థానంలో నిలపి జిల్లాకు మంచిపేరు తీసుకు రావాలని ఎన్‌టియు జిల్లా నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎస్ రమణా రెడ్డి, జిల్లా నాయకులు మహమ్మద్ రఫీవి రాజశేఖర్,,వేణుగోపాల్, నాగభూషణ, మండల నాయకులు శ్రీనివాసులు, రవి, చంద్రశేఖర స్వామి, వై.రవి పాల్గొన్నారు.

మండల స్థాయి సైన్స్ ఫెయిర్ పదర్శన

విశాలాంధ్ర-పుట్లూరు: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల నందు మండల స్థాయి సైన్స్ ఫెర్ నిర్వహించడం జరిగింది.ఈ సైన్స్ ఫెయిర్‌కు మండలంలోని 8వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న ఆసక్తి గల విద్యార్థులు పాల్గొని వారు ఎన్నిక చేసుకున్న ప్రాజెక్ట్‌ను ఈ సైన్స్ ఫెర్ నందు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారులు, విద్యార్థులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు. అనంతరం మండల పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మరియు స్కూల్ కమిటీ ఛైర్మెన్‌లకు సమీక్షా సమావేశం స్థానిక ఆదర్శ పాఠశాల నందు నిర్వహించారు. ఈ సమావేశంలో చైర్మన్ నిర్వహించాల్సిన విధి విధానాలను వారికి వివరించారు. ఈ సమావేశానికి మండలంలోని ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కమిటీ చైర్మన్‌లు హాజరయ్యారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 3, జనవరి 2025

వెంటనే కరువు భత్యం, మధ్యంతర భృతిని ప్రకటించండి

ఎస్టీయూ నాయకులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఉద్యోగ ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన డీఏలు, 30 శాతం మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఎస్టియు జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈరోజు స్థానిక మండల వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారులు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి చేతుల మీదుగా ఎస్టియు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హరి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పెరిగిన ధరల సూచికకు అనుగుణంగా డిఎలను, పిఆర్సిని ప్రకటించి ఉద్యోగులకు ఉపశమనం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలిపారు. అలాగే గత ప్రభుత్వం నియమించిన 12వ పిఆర్సి కమిషనర్ రాజీనామా చేసినందున వెంటనే పిఆర్సి కమిషన్ నియమించి, నిర్దేశిత కాలపరిమితిలోపు నివేదిక తెప్పించుకుని, వీలైనంత త్వరగా పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొత్త పిఆర్సి అమలుకు ఆలస్యం అవుతున్నందున ఈలోపు ఉద్యోగులకు మధ్యంతర భృతి (ఐ.ఆర్)ని ప్రకటించే ఆనవాయితీ ఉందని, వాస్తవానికి 12వ పిఆర్సి 1.7.2023 నుండి అమలు చేయాలి కానీ ఇంతవరకు అమలు కాలేదని తెలిపారు. ఇప్పటికే ఒకటిన్నర సంవత్సరం ఆలస్యమైందని ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. దసరా, దీపావళి, నూతన సంవత్సర కానుకగా డిఎ, పిఆర్సి ప్రకటన ఉంటుందని ఆశించిన ఉద్యోగులకు నిరాశే మిగిలిందని తెలిపారు. 11వ పీఆర్సీ అమలు సందర్భంలో జరిగిన నష్టాన్ని, లోపాలను ఈ పీఆర్సీలో సరిదిద్ది న్యాయం చేస్తారని ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఎదురుచూస్తున్నారని తెలిపారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, గౌరవాధ్యక్షులు రామాంజులు యాదవ్ మాట్లాడుతూ అపార్ ఐడీలు సృష్టించమని పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులు శని, ఆదివారాలు పండుగ సెలవుల నుండి మినహాయింపు ఇవ్వాలని ఆర్జిత సెలవుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, 117 జీవోను రద్దు చేయాలని, సిపిఎస్, జిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పాఠశాల స్థాయిలో వివిధ రకాల యాప్‌లు రద్దు చేయాలని పదవీ విరమణ 62 సంవత్సరాలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, వీర మహేశ్వర, ఆర్థిక కార్యదర్శి ధనుంజయ రెడ్డి, జిల్లా కౌన్సిలర్లు వెంకటేశ్వర్లు రమణా నాయక్, చిట్టెమ్మ, ఉపాధ్యక్షులు చరణ్, ప్రధానోపాధ్యాయులు మురళీ కృష్ణ, బోగాధి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలందించాలి

పోలీస్ సిబ్బందికి ఎస్పీ పిలుపు

విశాలాంధ్ర-పుట్టపర్తి: కొత్త ఏడాదిలో పోలీస్ అధికారులు , సిబ్బంది మరింత ఉత్సాహంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎస్పీ వి.రత్న సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ , డిఎస్పీలు ,సిఐలు, ఎస్ఐలు జిల్లా పోలీస్ అన్ని శాఖల సిబ్బంది ఎస్పీ వి.రత్నని కలిసి పూల బొకేలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి అందరికీ ఎస్పీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎస్పీ సూచించారు. కొత్త ఏడాదిలో జిల్లాలో పూర్తిగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయాలని, చెకోపోస్టుల వద్ద మరింత నిఘా పెట్టాలని ఆదేశించారు. సైబర్ నేరాలు, పూర్తిగా అరికట్టాలన్నారు. అదేవిధంగా మత్తు పదార్థాల నియంత్రణపై పటిష్ఠ చర్యలు తీసుకోవాలని, విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కొత్త ఏడాదిలో కొత్త ఆలోచనలతో ముందుకు నడిచి పోలీసు ప్రతిష్ఠను పెంచే విధంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, ఏవో సుజాత, డీఎస్పీలు విజయకుమార్, శివన్నారాయణ స్వామి, వెంకటేశ్వర్లు ,శ్రీనివాసులు , ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, డిసిఆర్ బిసిఐ శ్రీనివాసులు , ఎస్బి ఎస్ఐ ప్రదీప్ కుమార్, ఎస్ పి, సి సి రాఘవేంద్ర , సూపర్డెంట్ సరస్వతి,ఆర్ఐలు మహమ్మద్ వలి, మహేష్, సిఐలు, ఎస్సైలు, డిపిఓ సిబ్బంది ఏఆర్ జిల్లా పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత కుల బాంధవుని సన్మాన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని శివానగర్లో గల శివాలయం ఆలయ ఆవరణములో ఈనెల 4వ తేదీన నిర్వహించనున్న చేనేత కుల బాంధవుడు కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ సన్మాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మవరం పట్టణ చేనేత కులాల ఐక్యవేదిక నాయకురాలు సంకారపు జయశ్రీ తెలిపారు. గురువారం శివానగర్‌లో సన్మాన కార్యక్రమం సభ ఏర్పాట్లను చేనేత కులాల ఐక్యవేదిక నాయకులు పరిశీలించారు. అనంతరం కరపత్రాలను విడుదల చేశారు. తదుపరి జయశ్రీతో పాటు పలువురు కుల బాంధ నాయకులు మాట్లాడుతూ చేనేత కుల బాంధవుడు ఆత్మబంధువు ఆశాజ్యోతి తొగటవీర క్షత్రియుల బీసీ వర్గానికి చెందిన ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ను సన్మానించడం ఒక శుభదాయకమని, చేనేత కులాలకు చెందిన వారందరూ కుటుంబ సమేతంగా పట్టణంలో దాదాపు 80 వేల మంది చేనేత కులాలు తో పాటు తొగటవీర క్షత్రియ, పద్మశాలి, పట్టు శాలి, దేవాంగం, సకుల శాలి, కుర్ని, కత్రి, తదితర చేనేత కుల బాంధవులు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. చేనేత పరిశ్రమ, చేనేత కార్మికులను కాపాడుకునేందుకు సభ భవిష్యత్తులో శ్రీకారం చుడుతుందని తెలిపారు. కార్యక్రమంలో గిర్రాజులవి గద్దం పార్థసారథి, గద్దం శ్రీనివాసులు, పరిసే సుధాకర్, ఉక్కిసల గోవిందు, గుండా పుల్లయ్య, బీరే గోపాల్, బీరే కేశవ నీలురి శ్రీనివాసులు, గుద్దుటి రాము, పోలా ప్రభాకర్, పోలా వెంకటనారాయణ పాల్గొన్నారు.

హైవే విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందిస్తాం

విశాలాంధ్ర-గోరంట్ల: హైవే విస్తరణ పనుల కోసం భూములు ఇచ్చి కోల్పోయిన రైతులందరికీ ప్రభుత్వం ద్వారా అర్హత మేరకు పరిహారం తప్పనిసరిగా అందిస్తామని జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ తెలిపారు. మండలంలోని మంధలపల్లి గ్రామ సచివాలయంలో రోడ్డు పనులకు భూములు ఇచ్చిన రైతులకు గురువారం ఆర్డిఓ సువర్ణ అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ప్రధానంగా ముదిగుబ్బ- కోడూరు (342) రోడ్డు నిర్మాణానికి మొదటి ప్రకటనలోని కొంతమంది రైతులకు పరిహారం సక్రమంగా అందలేదని అయినా రెండవ ప్రకటన వచ్చిందని జాయింట్ కలెక్టర్‌కు తెలిపారు. అయితే పరిహారం ఎందుకు ఆలస్యం అవుతుంది అర్హత ఉన్న ఎందుకు రైతుల ఖాతాలలోకి పరిహారం జమ కాలేదు..కోర్టు కేసులు ఎంతవరకు పరిష్కారం అయ్యాయి తదితర సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ అధికారులతో చర్చించి పొరపాట్లు జరిగితే వాటిని సవరించి రైతులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో తహసిల్దార్ మారుతి సర్పంచ్ ప్రమీల ముసలి రెడ్డి,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు, అనంతరం ఆర్డీవో సువర్ణ తాసిల్దార్ కార్యాలయం సందర్శించి రికార్డులను పరిశీలించారు

ప్లేట్లు, వంట పాత్రల వితరణ..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచితంగా ప్లేట్లను, వంట పాత్రలను (60 వేల రూపాయల విలువ) మాజీ ఎమ్మెల్యే పల్లెం వెంకటేష్ కుమారుడు పల్లెం జనార్దన్ చేతుల మీదుగా ప్రిన్సిపాల్ ప్రశాంతికు అందజేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యార్థులకు ఇటువంటి సహాయ సహకారం మేము అందించడం మాకెంతగానో తృప్తి తో పాటు ఆనందాన్ని ఇస్తోందని తెలిపారు. ప్రిన్సిపాల్ ప్రశాంతి మాట్లాడుతూ విద్యార్థులకు, కళాశాలకు ప్రస్తుత ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం అందించడం శుభదాయకమని, దాతలు కూడా సహకరించి మాకు పూర్తి దశలో కార్యాలు జరగడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. తదుపరి దాతలను కళాశాల కమిటీ, ప్రిన్సిపాల్, కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఘనంగా సన్మానించారు.

9న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోండి

మంత్రి సత్య కుమార్ యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బత్తలపల్లి రోడ్డు సిఎస్బి కళ్యాణ మండపంలో ఉదయం 9 గంటలకు దాదాపు 90 కంపెనీలతో మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ ఆఫీసర్ బండ హరికృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ నిరుద్యోగ యువకులు ఇటువంటి జాబ్ మేళాను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి వెళ్లాలని వారు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సంస్కృతి సేవా సమితి సహకారంతో బహుళ జాతీయ 90 కంపెనీలు యాజమాన్య ప్రతినిధులు హాజరవుతున్నట్టు వారు తెలిపారు. శ్రీ సత్య సాయి జిల్లాలోని నిరుద్యోగ యువతీ ,యువకులకు ఇది ఒక చక్కటి అవకాశం అని, తమ విద్యా అర్హతలతో ఇంటర్వ్యూలకు హాజరుకావాలని వారు తెలిపారు. పదవ తరగతి నుండి ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బీఫార్మసీ, ఏం ఫార్మసీ, నర్సింగు, ఏదైనా డిగ్రీ, ఏదైనా బీటెక్, పీజీ చదివిన వారు అర్హులని తెలిపారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాలు వయసు కలిగిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నెలకు పదివేల రూపాయల నుండి 50 వేల రూపాయల వరకు వేతనం ఉంటుందని తెలిపారు. ఈ ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు కచ్చితంగా విద్యార్హత పత్రాలు జిరాక్స్, ఆధార్ కార్డు, రెండు ఫోటోలతో రావలసి ఉందని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 91 8228846‌5కు గాని 9490442576 కు గాని 9390176421 సంప్రదించాలని తెలిపారు. కావున జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ జాబ్ మేళా ను సద్వినియోగం చేశారని వారు తెలిపారు.

ఎస్సీ,ఎస్టీ రైతులకు స్పింకర్ల పంపిణీ

- ఏపిఎంఐపి పిడి సుదర్శన్

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా ఎస్సీ,ఎస్టీ రైతులకు ప్రత్యేక బడ్జెట్ ద్వారా సబ్సిడీపై డ్రిప్పు, స్పింకర్లు పంపిణీ చేస్తున్నట్లు ఏపీఎంఐపి పిడి సుదర్శన్ తెలిపారు. గురువారం తమ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రైతులకు 38వేల హెక్టార్ల వరకు డ్రిప్పు, స్పింకులర్లు పంపిణీ చేయడానికి అవకాశం ఉన్నట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా 2,700 హెక్టార్ల వరకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇంకా ఎస్సీ, ఎస్టీలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా బడ్జెట్ ను కేటాయించిందని తెలిపారు. ఎస్సీ రైతులు 2,473 హెక్టార్లు, ఎస్టి రైతులు 2800 హెక్టార్ల వరకు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వెల్లడించారు. ఇందులో 186 హెక్టార్ల వరకు మాత్రమే నాన్ సబ్సిడీ అమౌంట్‌ను కట్టి పరికరాలను పొందడం జరిగిందన్నారు. కాబట్టి మిగతావారు కూడా నాన్ సబ్సిడీ అమౌంట్ కట్టి డ్రిప్పు, స్పింకులర్లు పొందాలని సుదర్శన్ సూచించారు.

సౌత్ జోన్ హాకీ పోటీలకు కే.హెచ్ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-ధర్మవరం : సౌత్ జోన్ హాకీ పోటీలకు ధర్మవరం కే.హెచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు చెందిన డి.లోకేష్ (బి.కాం) ద్వితీయ సంవత్సరం, యస్. ఓంశేఖర్ (బి.ఏ), ద్వితీయ సంవత్సరం, పి.నాగరాజు (బి.కాం), తృతీయ సంవత్సరం, ఏ.బాల ఓబిలేసు (బి.ఏ) ప్రథమ సంవత్సరం ఎంపికైనట్లు గురువారం కళాశాల ప్రిన్సిపల్ డా.కే.ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. గతనెల 10తేదీన ఎస్కే యూనివర్సిటీ నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచి ఎస్కే యూనివర్సిటీ జట్టుకు ఎంపికయ్యారన్నారు. కళాశాల ఇంటర్ కాలేజియే టోర్నీలో రన్నారప్‌గా ఎంపికైందన్నారు. తమిళనాడులోని యూనివర్సిటీ అఫ్ మద్రాస్‌లో 3వ తేదీ నుండి ప్రారంభమయ్యే సౌత్‌జోన్ హాకీ పోటీలకు ఎస్కే యూనివర్సిటీ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు.

చేతి వృత్తులలో నైపుణ్యాభివృద్ధి కోసం దరఖాస్తు చేసుకోండి ..

మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్

విశాలాంధ్ర-కదిరి: చేతి వృత్తులలో నైపుణ్యాభివృద్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలోని మహిళా సంఘాల సభ్యులు, వారు కుటుంబ సభ్యులు, సర్వీస్ ప్రొవైడర్స్ అయినా ఏసీ రిఫ్రిజిరేటర్, వాషింగ్ మిషన్, వాటర్ ప్యూరిఫైయర్ రిపేర్ చేయువారు, వృత్తి సంబంధిత సేవలు వడ్రంగి, ప్లంబింగ్, విద్యుత్, సెలూన్ పని చేస్తూ సేవలు అందించే వారు నైపుణ్యాభివృద్ధి కోసం మున్సిపల్ కార్యా లయం లేదా మెప్మా కార్యాలయంలో 16లోపు పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

విశాలాంధ్ర క్యాలెండర్లు ఆవిష్కరించిన టీడీపీ నాయకులు

విశాలాంధ్ర-అమరాపురం: మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం విశాలాంధ్ర దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండరు తెలుగు దేశం పార్టీ మండల కన్వీనర్ గణేష్ ఆధ్వర్యంలో స్థానిక మండల విశాలాంధ్ర విలేఖరి విద్యాసాగర్ సమక్షంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు మాజీ ఎంపిటిసి చంద్రప్ప తమ్మడేపల్లి తెలుగుదేశం పార్టీ కన్వీనర్ హనుమంతరాయ వలస చెరువు ఆయకట్టు సంఘం ప్రెసిడెంట్ నాగరాజు, రామ్మూర్తి, మంజునాథ్ ఎస్సీ సెల్ నాయకుడు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ చేసిన ఎంపిడిఓ

విశాలాంధ్ర-గుడిబండ : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ గంగాధర్, ఉపాధి హామీ పథకం సిబ్బంది 2025 నూతన విశాలాంధ్ర క్యాలండర్లను గురువారం ఆవిష్కరణ చేశారు. విశాలాంధ్ర దినపత్రిక నిక్కచ్చిగా వాస్తవాల వార్తలు రాస్తూ పేదల కోసం, బడుగు బలహీన వర్గాల ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందన్నారు. సమాజానికి, ఉపయగపడే సమాచారం ప్రచురితమవుతుందన్నారు. ఏపీవో భార్గవి, ఈసీ లక్ష్మీనాయక్, టెక్నికల్ అసిస్టెంట్‌లు దాసన్న, తిరుమల గౌడ్,పవిత్ర, శ్రీనివాసులు సతీష్, పంచాయతీ కార్యదర్శిలు ప్రకాష్, పరిపూర్ణ చారి పాల్గొన్నారు.

టీడీపీ విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేద్దాం..

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

విశాలాంధ్ర-కదిరి : కదిరి పట్టణం సమీపంలోని మదనపల్లి రోడ్డులో పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం జరగనున్న నియోజకవర్గ టిడిపి విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు మధ్యాహ్నం 3 గంటలకు జరిగే నియోజకవర్గ విస్తృత సమావేశానికి గ్రామస్థాయి కమిటీ సభ్యులు మండల స్థాయి కమిటీ సభ్యులు, మండల కన్వీనర్లు, మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల ఇంచార్జులు, బూత్ కమిటీ సభ్యులు హాజరై సమావేశాన్ని జయ ప్రదం చేయాలని కోరారు.

5న రైల్వే బ్రిడ్జి ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి సోమన్న రాక

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ పట్టణంలోని ఈనెల 5న రైల్వే బ్రిడ్జి ప్రారంభోత్సవానికి, కేంద్ర మంత్రి సోమన్న రానున్నారు. పర్యటన ఏర్పాట్లు ఇతర రైల్వే సమస్యల గురించి ఎంపీ పార్థసారథి కార్యాలయంలో సౌత్ సెంట్రల్ రైల్వే, సౌత్ వెస్టన్ రైల్వే అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు. రైల్వే బ్రిడ్జి ప్రారంభంతో ప్రయాణికుల కష్టాలు తీరన్నాయని రూ.25 కోట్లలతో బ్రిడ్జి నిర్మించారని ఆయన తెలిపారు.

పది రోజుల్లో విద్యార్థుల్లో మార్పు రావాలి

విశాలాంధ్ర-అగళి : ఉపాధ్యాయులు విద్యార్థులకు గుణత్మాకమైన విద్యను బోధించి వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, గుండుమల తిప్పేస్వామి అన్నారు. స్థానిక ఆదర్శ పాఠశాలలో గురువారం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఎక్కడా లేని విధంగా అగళి ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు తక్కువ మార్కులు వచ్చాయని ఉపాధ్యాయుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటర్ విద్యార్థులు చదువుల పట్ల శ్రద్ధ కనపరచకపోవడంతో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చాయని, స్వయంగా పరీక్ష పేపర్లను తాము చూసి నివ్వెర పోయామన్నారను. ఉపాధ్యాయులు అంకితభావంతో అర్థమయ్యే రీతిలో పాఠాలు బోధించి వారానికి ఒకసారి పరీక్షలు నిర్వహించి విద్యార్థులను మెరుగుపరచాలన్నారు. పది రోజుల్లో మార్పు రావాలన్నారు కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్, రాష్ట్ర వక్కలిగా కన్వీనర్ విఎం పాండురంగప్ప కన్వీనర్ కుమారస్వామి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానంలో ధర్మవరం బాలికల జట్టు

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రస్థాయిలో జరిగిన ఇంటర్ స్కూల్ స్టేట్ లెవెల్ టోర్నమెంట్లో ధర్మవరం బాలికల జట్టు రాణించి టోర్నమెంట్ రన్నర్స్‌గా (ద్వితీయ స్థానం) సాధించిందని అనంతపురం ఉమ్మడి జిల్లా బాస్కెట్బాల్ అసోసియేషన్ అసోసియేట్ సెక్రటరీ శెట్టిపీ జయచంద్రా రెడ్డి తెలిపారు. 2024 డిసెంబర్ 28, 29, 30 తేదీలలో చిత్తూరు నగరంలోని పిఈఎస్ పబ్లిక్ స్కూల్‌లోని జరిగిన టోర్నమెంట్లో ధర్మవరం జట్టు చిత్తూరు జిల్లాకు చెందిన బంగారుపాలెం జట్టు తలపడగా ఫైనల్స్‌లో బంగారుపాలెం జట్టు 36 పాయింట్లు, ధర్మవరం జట్టు 34 పాయింట్లు సాధించగా, కేవలం రెండు పాయింట్లు తేడాతో ధర్మవరం జట్టు ఓటమి చెంది, రన్నర్స్‌గా నిలిచింది అని తెలిపారు. మొత్తం 22 జట్లు పాల్గొన్నాయని తెలిపారు. ధర్మవరం బాలికల జట్టును జయచంద్రరెడ్డి, ధర్మాంబ బాస్కెట్బాల్ అసోసియేషన్ అధ్యక్షులు మేడాపురం రామిరెడ్డి, సెక్రటరీ వాయల్పాడు ఇదయతుల్లా, కోచ్ సంజయ్ అభినందనలు తెలిపారు.

ప్రధాని మోడీ రైతుల పక్షపాతి..

విశాలాంధ్ర-ఓబుళదేవరచెరువు: భారత ప్రధాని నరేంద్ర మోడీ రైతుల పక్షపాతి, రైతు సంక్షేమం కోసం పి.ఎం. కిసాన్ పథకం నిధులను రూ. 6 వేలు నుంచి రూ.10 వేలకు పెంచారని బిజెపి మండల అధ్యక్షులు వీరాంజినేయులు పేర్కొన్నారు. పీఎం కిసాన్ నిధుల పెంపును హర్షిస్తూ స్థానిక సోమవారం అంబేద్కర్ కూడలిలో బిజెపి నాయకులు ప్రధాని మోడీ చిత్రపటానికి పూలమాలలు వేసి పాలాభిషేకం చేశారు. వీరాంజినేయులు మాట్లాడుతూ.. మోడీ సార్థ్యంలో పేద ప్రజలు, రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ స్టేట్ ఆర్గానిక్ కన్వీనర్ చింతా శరత్ కుమార్ రెడ్డి, మాజీ అధ్యక్షులు సున్నంపల్లి రంగారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అశ్వర్థప్ప పాల్గొన్నారు.

హామీలు అమలుపరిచి మాట నిలుపుకోండి

మాజీ మంత్రి పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ

విశాలాంధ్ర-సోమందేపల్లి: కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు పరచి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని మాజీ మంత్రి పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త ఉషశ్రీ పేర్కొన్నారు. మండల పరిధిలోని మాగే చెరువు పంచాయతీ రంగేపల్లి గ్రామంలో గురువారం స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి గుడ్ మార్నింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో నేను పర్యటిస్తున్నానని ప్రతి గ్రామంలో రైతులు, విద్యార్థుల తల్లిదండ్రులు, డ్వాక్రా మహిళలు అన్ని వర్గాల వారు కూడా ఈ ప్రభుత్వంపై విసుగు చెందారని, జగనన్న ప్రభుత్వం ఉండి ఉంటే ఈపాటికి ప్రతి రైతు ఖాతాలోన రైతు భరోసా, విద్యార్థి తల్లుల ఖాతాలో అమ్మ ఒడి, జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి ఒక్క పథకాన్ని అమలుపరిచే వాడని అన్నారు. ఈ కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, టౌన్ కన్వీనర్ గోవిందమ్మ గారి శ్రీనివాసులు, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు రమాకత్ రెడ్డి, జడ్పిటిసి అశోక్, పాల్గొన్నారు.

సీసీ రోడ్లకు భూమి పూజ చేసిన ఎంపీపీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: మండలంలోని బి.కొట్టాల గ్రామంలో ముదిగుబ్బ మండల అధ్యక్షులుగొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్ గురువారం సీసీ రోడ్లు కి భూమి పూజ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ మండల అభివృద్ధికి చాలా తోడ్పాటు అందిస్తున్నారని అన్నారు. ఈ మేరకు మంత్రికి, ఎంపీపీకి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు

విశాలాంధ్ర-కొత్తచెరువు: ధర్మవరం రోడ్డు నందు ఉన్న జగనన్న కాలనీలో 384 సర్వే నెంబర్లు ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను ఆక్రమించుకొని నిర్మాణాలుచేపడితే కఠిన చర్యలు తప్పవని. తాసిల్దార్ నీలకంఠారెడ్డి, తెలిపారు. ఈ కాలనీలో ఖాళీగా ఉన్న ఇళ్ల స్థలాలను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తే కఠిన చర్యలు తప్పమన్నారు. ఇళ్ల పట్టాలు ఇచ్చినా వాటిని మరొకరు ఆక్రమించుకొని ఇంటి నిర్మాణాలు చేపడుతున్నారు అన్నారు ఇలాంటి వాటికి పాల్పడితే చట్టరీత చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కాలనీలో ఉన్న ఇళ్ల పట్టాలను పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, విచారణకు ఒక బృందాన్ని ఏర్పాటు చేసిందని దర్యాప్తు పూర్తి అయ్యేంతవరకు ఇంటి నిర్మాణాలు చేపట్టరాదు అన్నారు.

సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-రొళ్ల: గ్రామాల్లో నెలకొన్న రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికి కోసం భూ రెవిన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్ తహసీల్దార్ షేక్షావలి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని గుడ్డగురికి గ్రామంలో ప్రజలతో కలిసి అధికారులు గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరై వన్-బి అడంగల్ పాస్ పుస్తకములు వంటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్జీలను 45 రోజుల్లో పరిష్కారానికి చొరువ తీసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఎంపీడీవో రామారావు,ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సంజీవరాయుడు,మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గిరియప్ప పాల్గొన్నారు.

ఎస్పీకి నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం : ఎస్పీ రత్నాకు ధర్మవరం ఎంఎండిఏ అధ్యక్షులు రోషన్ జమీర్ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సరం సందర్భంగా పుట్టపర్తికి వెళ్లి, మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్పీతో మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలకు సంబంధించిన ఎటువంటి సమస్యలు వచ్చినా సహాయ సహకారాలు అందించాలని కోరారు. స్పందించిన ఎస్పీ మాట్లాడుతూ మైనారిటీ లకు అన్నివేళలా అండగా ఉంటూ తమ సమస్యలను పరిష్కరించుటలో తన వంతు కృషి చేస్తానని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు దాదా పీర్, జిల్లా సభ్యులు ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షులుగా బి.ఉదయ్‌కుమార్

విశాలాంధ్ర-హిందూపురం: పట్టణంలోని పాండురంగ నగర్ కానక దాస కళ్యాణమంటపంలో గురువారం నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ జిల్లా పార్టీ కార్యదర్శి, పట్టణ ఎన్నికల నిర్వహణ అధికారి తిరుమలేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఏకాభిప్రాయంతో 8వ వార్డుకు చెందిన ఎస్ సి సామజిక వర్గానికి చెందిన, యువ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ఉదయ్ కుమార్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్రంలో ఎన్డిఏ ప్రభుత్వాలు చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు తిరుపతి జిల్లా ఇంచార్జ్ పిడి. పార్థసారథి, జిల్లా ఉపాధ్యక్షులు వరప్రసాద్ పాల్గొన్నారు.

షిరిడి సాయికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్‌లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాబాకు ప్రీతిపాత్రమైన గురువారం దాదాపు 1000 మంది భక్తులకు దాక అన్నదానం చేశామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ ఆవరణంలో బాబా విగ్రహాన్ని ఊరేగించారు. కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, శుక్రవారం 03, జనవరి 2025

ప్రతి కూలికి పని కల్పించాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: ఉపాధి హామీ పథకంలో అడిగిన ప్రతి కూలికి పని కల్పించాసిన బాధ్యత ఆయా గ్రామాల క్షేత్ర సహాయకులదే నని మండల ఏపీవో చంద్ర శేఖర్ తెలిపారు. గురువారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఉపాధి హామీ పథకం పనితీరు పై సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి ఒక్కరికి పని కల్పించాలని, పనులు లేక ఎవరు వలస పోరాదని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నీకల్ అసిస్టెంట్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఈ సి రమేష్, టెక్నీకల్ అసిస్టెంట్లు కపివర కుమార్,అంజనప్ప, శరత్,క్షేత్ర సహాయకులు లక్ష్మయ్య,మహేంద్ర, ఆంజనేయులు,జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

షిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణములోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్ లో వెలిసిన శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా విగ్రహానికి తొలుత వివిధ పూజలతో పాటు పంచామృతాభిషేకము, అర్చనలు నిర్వహించారు. అనంతరం బాబా విగ్రహాన్ని అర్చకులు అలంకరించిన వైనం అందరిని ఆకట్టుకుంది. అనంతరం ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి గురువారము ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు భక్తాదుల, ఆరోజు వచ్చిన దాతలు పేరిటన అర్చనలు పూజలు నిర్వహిస్తామని తెలిపారు. అంతేకాకుండా గత కొన్ని సంవత్సరాలుగా ప్రతిరోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గురువారం బాబాకు ప్రీతి అయిన రోజు సందర్భంగా, దాదాపు 1000 మంది కుదాక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని తెలిపారు. పద్ధతిలో ప్రత్యేక పద్ధతిలో బాబా విగ్రహాన్ని ఊరేగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వందల సంఖ్యలో భక్తులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే చర్యలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో గల ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక, మాధ్యమిక, ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సెలవుల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ లు గోపాల్ నాయక్, రాజేశ్వరి దేవి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సంక్రాంతి సెలవులు జనవరి 10వ తేదీ నుంచి 19వ తేదీ వరకు ఉంటాయని తెలిపారు. తిరిగి పాఠశాలలు పునఃప్రారంభం ఈనెల 20వ తేదీన ఉంటుందని తెలిపారు.అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకంలో విద్యార్థులందరికీ కూడా నాణ్యమైన భోజనాన్ని పంపిణీ చేయాలని, మెరుగైన భోజనాన్ని అందించే బాధ్యత ఆయా పాఠశాలల హెడ్మాస్టర్ దేనిని వారు స్పష్టం చేశారు. అదేవిధంగా సంక్రాంతి సెలవులు తల్లిదండ్రులు కూడా తమ విద్యార్థులను గమనిస్తూ ఉండాలని తెలిపారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రులకు చెప్పకుండా ఎక్కడ కూడా బయటకు వెళ్ళరాదని తెలిపారు. సంక్రాంతి సెలవుల్లో విద్యార్థుల పట్ల జాగ్రత్తగా ఉండాల్సిన బాధ్యత తల్లిదండ్రుల దేనిని తెలిపారు. అదేవిధంగా హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు కూడా తల్లిదండ్రులు లేదా సంరక్షణ బాధ్యత కలిగిన వారు మాత్రమే తమ పిల్లలను తమ ఊర్లకు తీసుకొని వెళ్లాలని తెలిపారు. ఈ విషయమై హాస్టల్ వార్డెన్లు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.

రిజిస్ట్రేషన్ స్టాంపుల కొరత

విశాలాంధ్ర-నార్పల : అనంతపురం జిల్లా మండలా లల్లో రిజిస్ట్రేషన్ స్టాంపులకు కొరత ఎక్కువగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. దీంతో పక్క జిల్లాలకు పరుగులు పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది.స్టాంపు కొనుగోలు చేయడమే కాకుండా రానూ,పోనూ రవాణా చార్జీలు కూడా భారం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ స్టాంపు విధానం అమలులోకి తెచ్చినప్పటికీ అనంతపురం జిల్లాలో ఈ స్టాంపులు దొరకక బ్యాంకు రుణాలకు, రిజిస్ట్రేషన్‌లకు ఆటంకం ఏర్పడుతున్నది. జిల్లాలో స్టాంప్ వెండర్లు వందల మంది ఉన్నప్పటికీ 300, 400 కిలోమీటర్లు కర్నూలు జిల్లాకు స్టాక్ హెూల్డింగ్ ఆఫీసు కి వెళ్ళినప్పటికీ 100, 200 స్టాంప్‌లు ఇచ్చి వెనక్కి పంపిస్తున్నారు. స్టాక్ హెూల్డింగ్ ఆఫీస్‌లో రిజిస్ట్రేషన్ చలానాలు కట్టే వారికి మాత్రమే స్టాంపులు కొద్దిపాటిగా అందిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ఉన్నతాధికారులు స్పందించి విలువైన ఈ స్టాంపులను అందుబాటులో ఉంచాలని అమ్మకందారులు, కొనుగోలుదారులు కోరుతున్నారు.

మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ

విశాలాంధ్ర-రాప్తాడు : మొక్కలు పెంపకంతో పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి అన్నారు. ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ సాకే తిరుపాలు, ఈఓఆర్డీ ఆనందప్రసాద్, సూపరింటెండెంట్ పద్మావతితో కలిసి గురువారం మొక్కలు నాటారు. ముమ్ముందు మరిన్ని మొక్కలు నాటుతామన్నారు. పంచాయతీ కార్యదర్శులు ప్రేమ్ కుమార్, రమణారెడ్డి,అరుణ,శైలజ, ఫీల్డ్ అసిస్టెంట్లు తలారి శివ, నాగభూషణం తదితరులు ఉన్నారు.

బీజేపీ మండల అధ్యక్షులుగా నాగరాజ్ యాదవ్

విశాలాంధ్ర-శెట్టూరు: భారతీయ జనతా పార్టీ జాతీయ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, జిల్లా పార్టీ సూచనల మేరకు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురువారం శెట్టూరు మండల కేంద్రంలో అధ్యక్ష ఎన్నికల్లో ఆర్ఓ గంగాధర సమక్షంలో నూతన బిజెపి మండల అధ్యక్షుడుగా చింతర్లపల్లి నాగరాజ్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు రాష్ట్ర పార్టీ ఆదేశాలకు పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు బంగారు మల్లారెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ ముప్పురి దేవరాజు, సోషియల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ నగేష్,సీనియర్ నాయకులు నంజుండ రావు, మాజీ మండల అధ్యక్షులు,వెంకటరమణ స్వామి,కుందుర్పి మాజీ మండల అధ్యక్షులు వెంకటేష్, బ్రాహ్మసముద్రం మండల అధ్యక్షులు, రామదాసు,కరేగౌడ, కళ్యాణదుర్గం పట్టణ అధ్యక్షుడు సునీల్ నాయకులు మహేష్, దోనతిమ్మప్ప, పాల్గొన్నారు.

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గా హెూన్నూరు గ్రామానికి నూర్ మహ్మద్ భార్య ఆశాబి గురవారం మగబిడ్డకు జన్మనిచ్చింది. వైద్య ఖ్చులు కోసం ఉద్దేహాళ్ గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు మున్నా రూ.2000 ఆర్థిక సాయం చేశారు. నూర్ మహ్మద్ ఆర్టీసీ బస్సు డ్రైవర్గా పని చేస్తుండేవాడు గత కొంత కాలంగా డ్రైవర్ తోలగించారు. భార్య ఆశాబి గురువారం మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న తెలిసిన మున్నా తన వంతుగా సాయం చేశారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-రాప్తాడు: మత్తు పదార్థాలు,డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని రాప్తాడు సిఐ శ్రీహర్ష సూచించారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు మత్తు పదార్థా లకు బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్ మహమ్మారి నేడు ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న ఒక వ్యసనమన్నారు. దీనిని తరిమి కొట్టాల్సిన బాధ్యత యువత, విద్యార్థులపై ఉందన్నారు. డ్రగ్స్ తో విచక్షణ కోల్పోతారని ఎప్పుడు ఏం చేస్తారో కూడా తెలియని పరిస్థితి వారిదన్నారు. కార్యక్రమంలో ఎండి రమాకాంత్ రెడ్డి, ఏఓ వి.వి.శివా రెడ్డి, ఎస్వీఐటి విష్ణువర్ధన్, ఈసీఈ విభాగాధిపతి షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలోని హిందూపురం పార్లమెంట్ సభ్యులు కార్యాలయంలో బికే పార్థసారథి పార్లమెంటు సభ్యులు, హిందూపురం చేతుల మీదుగా వారి కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధ్యాపకుల సంఘం జిల్లా అధ్యక్షులు డా.కే జయప్ప, సంఘ సభ్యులు హరి ప్రసాద్, శ్రీనివాసులు, తదితర అధ్యాపకులు ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై 22 వినతులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని ధనియానిచెరువు గ్రామ సచివాలయం ఆవరణలో గురువారం జరిగిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలపైకి 22 వినతులు వచ్చినట్లు తహసీల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. అందులో పిత్రాజితం భూములు వేరొకరి పాసు పుస్తకంలో నమోదైనట్లు,భూ రీసర్వే పై మరిన్ని అర్జీలు, దాయాదుల భూ పరిష్కారానికి పలు అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ దిల్షాద్,మండల సర్వేయర్ జిలాని,ఆర్ ఐ శ్రీధర్,విఆర్వో అనూష ,రెవెన్యూ సిబ్బంది,కూటమి నాయకులు పోరెడ్డి హనుమంతు రెడ్డి,రెడ్డప్ప,రెడ్డప్ప రెడ్డి రైతులు పాల్గొన్నారు.

కాసం ఫ్యాషన్స్ స్టోర్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని నంద్యాల రోడ్డులో గురువారం కాసం ఫ్యాషన్స్ బట్టల దుకాణం సినీనటి యాంకర్ అనసూయ భరద్వాజ్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నటి అనసూయ మాట్లాడుతూ అధునాతన కలెక్షన్స్ తో నిత్య నూతన వెరైటీలతో కాసం ఫ్యాషన్స్ పేరు గాంచిందని అన్నారు. ఈ స్టోర్‌ను తాడిపత్రిలో తాను ప్రారంభించడం ఆనందంగా ఉందని చెప్పారు. అనసూయ మాల్ లోని లేడీస్ జెంట్స్ కిడ్స్ వెర్ అంతా కలియతిరిగి సందడి చేశారు. చుట్టు పక్కల వాసులంతా కాసం ఫ్యాషన్స్‌లో షాపింగ్ చేయాలని కోరారు. షాపింగ్ మాల్ డైరెక్టర్లు కాసం నమశ్శివాయ, కాసం మల్లికార్జున్, కాసం కేదారినాథ్, కాసం శివప్రసాద్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో 4 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ఇప్పటివరకు తెలంగాణ ఆంధ్రప్రదేశ్లలో 15వ స్టోర్స్ 16వ స్టోరు కూడా ప్రారంభించామన్నారు. మా వస్త్రాలను ఎల్లప్పుడూ ఆదరిస్తున్న ప్రజలకు కృతజ్ఞతలు పేర్కొన్నారు. అధునాతన ఫ్యాషన్ డిజైన్లను వినియోగ దారులకు తక్కువ రేటుకే నాణ్యమైన వస్త్రాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాసం ఫణి, కాసం సాయి కృష్ణ, కాసం ధీరజ్, డాక్టర్ కాసం ప్రీతం, యాంసాని ప్రవీణ్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

విశాలాంధ్ర-రొళ్ల: స్థానిక కమ్యూనిటీ ఆసుపత్రిలో నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వాటర్ ప్లాంట్ ను మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదూర గ్రామాల నుంచి ఆసుపత్రికి వచ్చే ప్రజలకు సౌకర్యార్థం కోసం మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆసుపత్రి కమిటీ సభ్యులు రమేష్ గౌడు,బ్యాడగేరి కాంతరాజు,ముదుపే గౌడు ముగ్గురు కలిసి తమ సొంత నిధులతో 25వేలు రూపాయలు వెచ్చించి వాటర్ ప్లాట్ ను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరైనారు వారు ప్రజలతో మాట్లాడుతూ రోగులకు వైద్య సిబ్బందికి మినరల్ వాటర్ ఏర్పాటు చేయడం ఎంతో ఉపయోగమని దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డాక్టర్. కృష్ణమూర్తి తెదేపా మండల కన్వీనర్ దాసిరెడ్డి,కుంచిటిగా ఒక్కలిగ రాష్ట్ర సాధికార కన్వీనర్ వి.యం పాండురంగప్ప టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర కార్యదర్శి బి.యస్ గురుమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి ఈరన్న,మాజీ వైస్ ఎంపీపీ సిద్ధగంగప్ప నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి మాజీ జెడ్పిటిసి సన్నతిమ్మప్ప,యువ నాయకులు యోగానంద్ బాల కృష్ణ,మూర్తి,తెదేపా బీసీ సెల్ మండలాధ్యక్షుడు దాసప్పపాళ్యం నాగరాజు వాల్మీకి టీఎన్ఎస్ఎఫ్ తాలూకు కార్యదర్శి కిరణ్, కుమార్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వైసీపీ నాయకులను పరామర్శించిన ఉషశ్రీ చరణ్

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం నియోజకవర్గంలోని చిలమత్తూరు మండలం పెద్దన్నపల్లిలో అక్రమ కేసులతో హిందూపురం సబ్ జైల్లో రిమాండ్‌లో ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులను, శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్సార్సీపి అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, గుడ్డంపల్లి వేణు రెడ్డి, వైఎస్ఆ ర్సిపి నాయకులు పరామర్శించారు. వైఎస్ఆర్సిపి అధ్యక్షురాలు ఉషశ్రీ శరణ్ మాట్లాడుతూ, బాలయ్య ఇలాకాలో వైసీపీ నాయకులపై దాడులు అధికమ య్యాయని, రాష్ట్రంలో శాంతిని కాంక్షిస్తున్నామని ప్రగల్బాలు పలికే డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హిందూపురం నియోజకవర్గంలో మహిళలపై దాడులు బీసీలపై దాడులు జరుగుతుంటే ప్రశ్నించారా అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఎ.శివ, జిల్లా మహిళా అధ్యక్షురాలు నాగమణి, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు మహేష్ గౌడ్, మండల కన్వీనర్ రాము, ధనుంజయ రెడ్డి, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వార్డు ఇంచార్జులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

పాఠశాల సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: పాఠశాల యాజమాన్య కమిటీలు తమ పాఠశాల సమగ్ర అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎంఈవోలు గోపాల్ నాయక్,సుబ్బిరెడ్డిలు తెలిపారు. గురువారం స్థానిక మానవ వనరుల కేంద్రంలో ప్రధానోపాధ్యాయులకు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కమిటీ విధివిధానాలు, ఎన్నిక,సమావేశాల నిర్వహణ,బాలల హక్కులు,పాఠశాల అభివృద్ధి ప్రణాళిక, సమకాలీన సమస్యలపై శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఈవో గోపాల్ నాయక్ మాట్లాడుతూ కమిటీలు ప్రతి రోజు మధ్యాహ్న భోజనం పై పర్యవేక్షణ చేయాలని సూచించారు. డిఆర్పీలు రామాంజినేయులు,బాబావలి,రెడ్డప్ప,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకురాలు మృతికి సంతాపం

విశాలాంధ్ర-పెనుకొండ: మండలంలోని మునిమడుగు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు వడ్డి గోవిందరాజులు తల్లి సుబ్బమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు గురువారం సోమందేపల్లి గ్రామంలో వారి స్వగృహం నందు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాధవనాయుడు, శ్రీరాములు,త్రివేంద్ర, వడ్డి మంజునాథ్, పల్లపు మహీంద్రా ,వడ్డి యల్లప్ప, రాజు, గోపాల్,సిపిఐ శ్రీరాములు, తదితర నాయకులు పాల్గొన్నారు.

మునిమడుగులో గ్రామసభ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండలం మునిమడుగు గురువారం పంచాయతీ గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో జరగవలసిన అభివృద్ధి పనులు, ఉపాధి హామీ పనుల గురించి, గ్రామ సభలో చర్చించారు, గ్రామ సభలో పాల్గొన్న ఎక్స్ ఎంపీపీ జిసి వెంకట రాముడు అధికారులు ఈ ఓ ఆర్ డి శ్రీదేవి, ఏపీవో జయమ్మ, మరియు పంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది మరియు పాల్గొన్నారు.

ఎస్టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-బుక్కపట్నం: మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాల నందు ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, ఎంఈఓ గోపాల్ నాయక్ గురువారం ఎస్టీయు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హత గల స్కూల్ అసిస్టెంట్లను ప్రధాన ఉపాధ్యాయులుగా అవకాశం కల్పించాలని, పి ఆర్ సి లేట్ అవుతున్న తరుణంలో 30% ఐ ఆర్ ప్రకటించాలని, ఖాళీగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లు, ఆంగ్లం తెలుగు పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు గోపాల్ నాయక్, మోహన్ బాబు, ఎస్ టి యు మండల అధ్యక్షులు శంకరనారాయణ,తిప్పన్న,రామాంజనేయులు, భాస్కర్ చౌదరి, ప్రమీలమ్మ, మంజుల, వనజ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎంసి కమిటీ సభ్యులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి చైర్మన్ లకు ఎంఈఓ రవిచంద్ర కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో విధులు బాధ్యతల గూర్చి శిక్షణ ఇచ్చారు. పాఠశాల అభివృద్ధి భౌతిక మౌలిక వసతుల కల్పించడం విద్యార్థుల హాజరు పాఠశాల సమగ్ర అభివృద్ధికి ఎలా కృషిచేయాలనే విషయాలపై ఆ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్పీలు బంగారులింగ,రాజేష్,అశోక్ కుమార్,జయరామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఎస్ఎంసి కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

అనర్థాల గురించి ప్రజలకు వివరిస్తున్న కళాజాత బృందం

విశాలాంధ్ర-శింగనమల: ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో గురువారం స్మార్ట్ ఆశిర్వాద్ ప్రాజెక్టులో భాగంగా గురువారం ఐటిసి వారి సహకారంతో అనంతపురం జిల్లాలోని 40 గ్రామాల్లో అయోడిన్ లోపం వలన కలిగే అనారోగ్య సమస్యలపై సూక్ష్మ పోషకాలు శాఖాహారం పైన ఐజిడి జిల్లా కోఆర్డినేటర్ దరగయ్య అధ్యక్షతన కళాజాతను నిర్వహించారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

విశాలాంధ్ర-అనంతపురం క్రైం: పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులదే అని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఉన్నారు. గురువారం ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్అసోసియేషన్ ఆధ్వర్యంలో కాలవ శ్రీనివాసులును మైనారిటీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మైనారిటీ ఉద్యోగులతో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ పథకాలు పారదర్శకంగా అమలయ్యే విధంగా ఉద్యోగులు ప్రజలకు సేవలు అందించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ కార్యాలయానికి వచ్చే ప్రజలకు తగినంతగా శాఖాపరమైన సేవలు అందించాలని సూచిం చారు. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములై శాఖాపరమైన సేవలు అందించాలని తెలిపారు. అంకితభావంతో విధులు నిర్వర్తించి ప్రభుత్వానికి మంచిపేరు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా రాష్ట్ర సహాధ్యక్షులు ఫక్రుద్దీన్, సహాయ కార్యదర్శులు ఫరూక్, హిదయతుల్లా, జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ఉపాధ్యక్షులు జీలాన్, అశ్రాఫ్, అలీ, జాకీర్, సర్దార్, మసి ఉద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

అనంత వేదికగా 7వ జాతీయ లఘు చిత్రాల పండుగ మహెూత్సవం

విశాలాంధ్ర-గోరంట్ల : జనవరి 27 నుండి ఫిబ్రవరి 2వ తేది వరకు వారం రోజుల పాటు జరిగే 7వ అనంత జాతీయ లఘు చిత్రోత్సవడానికి అనంతపురం జిల్లా వేదిక కానున్నది, ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా వారం రోజుల పాటు జరిగే లఘు చిత్రాల పోటీలు, ప్రదర్శన అనంతపురం ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యములో హెచ్ విజన్ ఇండియా జి ఎం ఎస్ గ్యాలరీ ఫిల్మ్స్ సహాయ సహకారాలతో అనంతపురం వేదికగా ముస్తాబవుతున్నది, ఈ కార్యాక్రమానికి సంబంధించిన గోడ పత్రికను అనంతపురం ఫిల్మ్ సొసైటీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు జి ఎం ఎస్ గ్యాలరీ ఫిల్మ్స్ అధినేత సురేష్, 'ప్రాక్సో ఆప్' అధినేత ముదార్ సుధీర్, డిస్కవరీ అనంతపురం ఏజి .అనిల్ కుమార్, ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపల్ మురళీధర్ రావు,ఎస్ ఆర్ ఐ కాలేజ్ అధినేత విశ్వనాథరెడ్డి, తోట బాలన్న,తోట భరద్వాజ్, యాంకర్ రమేష్,డి సీ ఐ సి ప్రెసిడెంట్ రవీంద్రనాథ్ రెడ్డి,కెవి.రమణ (మీనాక్షమ్మ ఫౌండేషన్) వీర రాఘవ రెడ్డి, చిత్ర దర్శక నిర్మాత రషీద్ బాషా చేతుల మీదుగా ఆవిష్కరించారు.

రెవిన్యూ సదస్సులో పాల్గొన్న ముదిగుబ్బ ఎంపీపీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య విద్య ఆరోగ్యశాఖ మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ముదిగుబ్బ మండలం గాండ్లవారి పల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సుల కార్యక్రమం లో ముదిగుబ్బ మండల అధ్యక్షులు గొడ్డు మర్రి ఆదినారాయణ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజలు పలు సమస్యలను ఎంపీపీ మరియు తాసిల్దార్ కువిన్నవించు కున్నారు. సమస్యలకు సత్వరపరిష్కార మార్గం చూపుతామని ఎంపీపీ మరియు తాసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమం లో తాసిల్దార్ నారాయణ స్వామి, మండల రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు, గ్రామ సర్పంచ్, కూటమి నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూలు, కేజీబీవీ పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారంతాటిబండ్ల ప్రభాకర్ మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేశారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ,పరి టాల శ్రీరామ్ సూచనతో విద్యార్థుల కోసం ప్రభుత్వ హైస్కూల్లో మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేసినట్లు తాటిబండ్ల ప్రభాకర్ పేర్కొన్నారు. తమకు ఉచితంగా మోడల్ టెస్ట్ బుక్కులు పంపిణీ చేసినందుకు విద్యార్థులు ఆయనను అభినందించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: సూఫీ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కర్నూలు శాంతి రామ్ కంటి ఆసుపత్రి వారి చే యాడికి మండల కేంద్రంలోని పాత పోలీస్ స్టేషన్ దగ్గర అమీనా ఆప్టికల్స్‌లో గురువారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరానికి వివిధ కంటి జబ్బులు ఉన్న 75 మందికి కంటి వైద్య నిపుణులు చిరంజీవి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 16 మందికి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఆపరేషన్ల కొరకు వెళ్లే వారికి ఉచిత బస్సు, భోజన వసతి సౌకర్యము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అమీనా ఆప్టికల్స్ యజమాని సయ్యద్ సూఫీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య శాఖలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో నూతన సంవత్సరము 2025 ప్రారంభం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లో పని చేసే కార్యాలయ సిబ్బంది వైద్య ఆరోగ్యశాఖలో ఉన్న వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి ని కలిసి ముందుగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేసేటువంటి డాక్టర్స్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, సూపర్వైజర్స్, స్టాఫ్ నర్స్‌లు, ల్యాబ్ టెక్నీషియన్స్, ఆశాలు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవల్ని ఈ కొత్త సంవత్సరంలో మరింత అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ యుగంధర్, డాక్టర్ అనుపమ జేమ్స్, డాక్టర్ నారాయణ స్వామి డాక్టర్ రవిశంకర్,మలేరియా అధికారి ఓబులు, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్ రావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ

విశాలాంధ్ర-ఆత్మకూరు: ఆత్మకూరు జిల్లా పరిషత్ హై స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురువారం తాటిబండ్ల ప్రభాకర్ మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేశారు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ,పరిటాల శ్రీరామ్ సూచనతో విద్యార్థుల కోసం ప్రభుత్వ హైస్కూల్లో మోడల్ టెస్ట్ బుక్స్ పంపిణీ చేసినట్లు తాటిబండ్ల ప్రభాకర్ పేర్కొన్నారు .తమకు ఉచితంగా మోడల్ టెస్ట్ బుక్కులు పంపిణీ చేసినందుకు విద్యార్థులు ఆయనను అభినందించారు.

వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణంలో బాలికల ఉన్నత పాఠశాల లో గురువారం జరిగిన మండల స్థాయి విజ్ఞాన సైన్స్ ప్రదర్శనలో పలు పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని ఎంఈవో ఈశ్వరప్ప, రమాదేవి తెలిపారు. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయురాలు అనిత కుమారి ఆధ్వర్యంలో విజ్ఞాన సైన్స్ ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మండలస్థాయి వైజ్ఞానిక సైన్స్ కార్యక్రమానికి మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తయారు చేసిన పరికరాలను ప్రదర్శించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎద్దుల బండిని తొలగించాలని ఎంపీడీవోకు వినతి

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల పరిధిలోని తూట్రాలాపల్లి గ్రామములో రహదారిలో అడ్డంగా ఉంచిన ఎద్దులబండిని తొలగించాలని మండలంలోని తూట్రాళ్లపల్లికి చెందిన వెకటనాగిరెడ్డి గురువారం ఎంపీడీఓ వీరరాజు కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వెంకట నాగిరెడ్డి మాట్లాడుతూ మాఇంటి ఎదురుగా ఉన్న ఆదిరెడ్డి, లక్ష్మిరెడ్డి ఇంటి బయట రాళ్లు, ఎద్దులబండి ఉంచారన్నారు. గత వారం క్రితం కోర్టు ఆదేశాల మేరకు అడ్డుగా ఉన్న రాళ్లు, ఎద్దుల బండిని ఎంపీడీఓ వీరరాజు, ఎస్ఐ రమణ తొలగించారు. కానీ వారు కోర్టు ఆదేశాలను ధిక్కరించి మళ్లీ రాళ్లు, ఎద్దుల బండి అలాగే ఉంచారన్నారు. నాతో పాటు గ్రామ ప్రజల అవస రాలను గుర్తుంచుకుని రహదారిలో ఉన్న ఎద్దు లబండిని తొలగించాలని వారు ఎంపీడీఓను కోరారు.

కలల స్వప్నం నెరవేర్చుకోవాలి

విశాలాంధ్ర - జెఎన్టియుఏ: ఇంజనీరింగ్ విద్యార్థులు కలల స్వప్నాన్ని నెరవేర్చుకునేందుకు నిరంతరం అన్వేషణ,పరిశోధన,అధ్యయనం చేపడితేనే విజయ శిఖరాలను అధిరోహించగలరని అనంతపురం జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి పేర్కొన్నారు. నూతన సంవత్సరంలో సరికొత్త ఆవిష్కరణలకు, పాఠ్యాంశాలపై నిత్య అన్వేషణ, సాంకేతిక విజ్ఞాన వినియోగం, స్నేహితులతో సఖ్యత, క్రీడా, మానసిక వికాసాన్ని పొందేందుకు సమయపాలన కేటాయిస్తూ.. పయనించాలని విద్యార్థులకు సూచించారు. మనస్ఫూర్తిగా.. ప్రయత్నిస్తే ప్రతి కోర్సులోనూ.. ఉజ్వల భవిత, ఉపాధి అందిపుచ్చుకోగలరని అందుకు శారీరక దృఢత్వం కలిగి ఉంటే మానసికంగా దృఢంగా ఉండగలరని అన్నారు. నైపుణ్యాలు, కోర్స్ లో వస్తున్న సాంకేతిక విజ్ఞాన, ఆలోచనలు అమలు చేసే దిశగా పయనించాలని అన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని వలస, హలుకూరు ,అగ్రహారం తదితర గ్రామపంచాయతీ కార్యాలయంలో స్థానిక సర్పంచ్‌ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధిపై గ్రామసభలను గురువారం నిర్వహించారు. వలస యందు సర్పంచ్ నాగవేణి హితేంద్ర, గ్రామ కార్యదర్శి వీర కరియప్ప సమక్షంలో గురువారం గ్రామపంచాయతీ అభివృద్ధిపై గ్రామసభను నిర్వహించారు. అదేవిధంగా హలుకూరు నందు సర్పంచ్ హనుమక్క, గ్రామ కార్యదర్శి గౌరమ్మ ,స్థానిక టిడిపి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. అగ్రహారం నందు గ్రామ సర్పంచ్ రామన్న, గ్రామ కార్యదర్శి మహేష్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ అభివృద్ధిపై ప్రత్యేక సమావేశం జరిగింది . ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల వార్డ్ మెంబర్లు సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సైన్స్ ఎగ్జిబిషన్‌లో విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కణేకల్లు: కనికల్ నందు గురువారం బాలుర ఉన్నత పాఠశాల నందు సైన్స్ ఎగ్జిబిషన్ డెవలప్మెంట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో అన్ని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు అందరూ పాల్గొ న్నారు. విద్యార్థులు తమ తమ అనేక రకాల ప్రాజెక్టులను కళ్ళకు కట్టిన ట్లుగా తమ ప్రతిభను బొమ్మల రూపంలో సైన్స్ ద్వారా పాఠశాల విద్యా ర్థులకు అందరికి చూపించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, వన్, లక్ష్మణ ఎంఈఓ, 2 భవాని శంకర్, రాజేశ్ ,లక్ష్మీకాంత్ ఇతర ఉపాధ్యాయులు అందరూ ఇందులో పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులకు శిక్షణ తరగతులు

విశాలాంధ్ర - అగళి : స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని ఆర్డిటి భవనంలో గురువారం పాఠశాల యాజమాన్య కమిటీ సభ్యులకు ప్రధానోపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించారు ఈ శిక్షణా తరగతుల్లో ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు హాజరై మాట్లాడుతూ పాఠశాలలు ఏ విధంగా పర్యవేక్షించాలి ప్రధానోపాధ్యాయులు డ్యూటీ ఏ విధంగా నిర్వహించాలి ఈనెల ఆరవ తేదీన స్కూల్ లెవెల్ ట్రైనింగ్ జరపాలని ఎంఈఓ సూచించారు. ప్రతి ఒక్కరూ పాఠశాలల నిర్వహణను బాధ్యతగా తీసుకొని విద్యార్థులకు విద్యాభ్యాసం నిర్వహించాలన్నారు. మధ్యాహ్న భోజనం హాజరు తదితర వాటిని సక్రమంగా అమలు చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో ప్రధానోపాధ్యాయులు పాఠశాల యాజమాన్యం కమిటీ సభ్యులు ఉన్నారు.